# వేగుచుక్క
VC NEWS
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
నిజామాబాద్ ఆదివారం 18 మే 2025
వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 301
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




అద్భుతాల ఒడిలో.. అందాల సడిచుక్కలన్నీ ఒక్కసారే నేలకు దిగితే.. ఆకాశం..సముద్రం ఒక్కచోట కలిస్తే.. సందె వేళ సూరీడు..భూమిని ముద్దాడితే.. ఆ ఊహే ఎంతో అపు'రూపం'గా ఉంటుంది.. ఆ ఊహ దృశ్యమైతే ఇంకెంతో అద్భుతంగా ఉంటుంది.. అలాంటి రెండు అద్భుతాలు ఒక్కచోటే జతచేరితే మహాద్భుతమే కదూ!



2లో

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ
మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం

హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం


2లో

### ముంబై విమానాశ్రయానికి బాంబు బెదరింపు
బెదరింపు మెయిల్ రాకతో పోలీసుల అప్రమత్తం



2లో

### మిషన్ భగీరథకు మోకాలడ్డు
ఫ్లోరైడ్ ప్రాంతాలకు

విముక్తి పట్టని కాంగ్రెస్

మాజమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

### చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు
హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక


2లో



# మహిళలే దేశానికి ఆదర్శం

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు విశిష్ట గుర్తింపు సంఖ్య, క్యూఆర్ కోడ్‌తో ప్రత్యేక కార్డులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏటా మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, ఆ కార్డుల్లో ఆరోగ్య ప్రొఫైల్ వివరాలతో పాటు రుణ, వ్యాపార వివరాలను పొందుపరుస్తామని తెలిపారు.

- అందులోనే ఆరోగ్య, వ్యాపార, రుణాల సమాచారం
- త్వరలో పట్టణ మహిళలను సభ్యులుగా చేర్చే కార్యక్రమం
- వీహబ్ యాక్సిలరేషన్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

**మహిళా సంఘాల సభ్యులకు ప్రత్యేక కార్డులు**

హైదరాబాద్: రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు విశిష్ట గుర్తింపు సంఖ్య, క్యూఆర్ కోడ్‌తో ప్రత్యేక కార్డులు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏటా మహిళలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, ఆ కార్డుల్లో ఆరోగ్య ప్రొఫైల్ వివరాలతో పాటు రుణ, వ్యాపార వివరాలను పొందుపరుస్తామని తెలిపారు. శనివారమిక్కడ వీహబ్ ఆధ్వర్యంలో వీహబ్ సీఈవో సీత పల్లచోళ్ల, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఐటీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్, పరిశ్రమలశాఖ డైరెక్టర్ మల్సూర్‌తో కలిసి 'ఉమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమం', చదువుకునే బాలికల కోసం 'యువ ఇన్నోవేషన్' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీహబ్‌తో 17 సంస్థలు,




విద్యాలయాలు ఒప్పందాలు చేసుకున్నాయి. మహిళా సంఘాలకు మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. "మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ గురుకులాలు, వసతిగృహాలు, కేజీబీవీలకు కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర వస్తువులన్నీ మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలన్న ఆలోచన చేస్తున్నాం. మహిళా సంఘాలకోసం హైటెక్ సిటీ సమీపంలో మూడున్నర ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మిస్తున్నాం. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన సుందరీమణులు ఈ నెల 21న అక్కడికి వచ్చి మహిళా సంఘాల స్టాళ్లను సందర్శిస్తారు.

**స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటిన ఇందిర**

దివంగత ప్రధాని ఇందిర దేశంలో మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారు. 1967 ఇండియా–చైనా యుద్ధం, 1971 ఇండియా–పాక్ యుద్ధంలో దేశాన్ని మహిళా శక్తి గెలిపించింది. సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలం అధ్యక్షురాలిగా పనిచేసి యూపీఏ–1, 2 ప్రభుత్వాలను విజయవంతంగా నడిపించి మహిళా శక్తి ఏమిటో చాటిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత స్వయం సహాయక సంఘాలను నిలబెట్టాం. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నాం. నెలకు సగటున ఒక్కో మహిళకు రూ.5 వేలు ఆదా అవుతున్నాయి.


2లో

### ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్
తిరంగా ర్యాలీలో

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య


2లో

## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి
విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం

ఏడుగురు ఎంపిలతో ఏడు బృందాల ఏర్పాటు

శశిథరూర్, కనిమోళి, సుప్రియా సూలెలకు చోటు

థరూర్ పేరను కావాలనే ఎంపిక చేసిన ప్రభుత్వం


2లో

### తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు
కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు

అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్

# పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి



## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం –టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా –టె–ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు–కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది.రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్దిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

## ఆపరేషన్ సిందూర్..సైనికులకు సెల్యూట్



హైదరాబాద్: పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు



హైదరాబాద్: దశాబ్దాలపాటు– దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ–ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

## ముంబై విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

ముంబై: ముంబై విమానాశ్రయ పోలీసులకు బాంబు బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రసిద్ధ తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ ను పేల్చేస్తామని బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, ఈ ఇమెయిల్ నేరుగా పోలీసుల అధికారిక ఇమెయిల్ ఐడికి పంపబడింది. ఉగ్రవాది అఫ్జల్ గురు, సాయిబాబు శంకర్ ఉరిశిక్షలను బెదిరింపు మెయిల్‌లో దుండగులు ప్రస్తావించినట్లు సమాచారం. వారిద్దరిని అన్యాయంగా ఉరితీశారని ఆరోపిస్తూ..ముంబైలోని రెండు ప్రముఖ ప్రదేశాలపై దాడులు చేస్తామని బెదిరించినట్లు– అధికార వర్గాలు తెలిపాయి. బెదిరింపు ఈమెయిల్ అందిన వెంటనే ముంబై పోలీసులు రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. విమానాశ్రయం, హోటల్ ప్రాంగణాలను స్కాన్ చేయడానికి బృందాలను నియమించారు. రెండు ప్రదేశాలలో భద్రతను పెంచారు. ముంబైలోని కీలక ప్రదేశాలలో నిఘా పెంచినట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతానికి ఎటు–వంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని అధికారులు చెప్పారు. ఈమెయిల్ ద్వారా బెదిరింపు వెనుక ఉన్న వ్యక్తిని గుర్తించడానికి అధికారులు ప్రస్తుతం దర్యాప్తు చేపట్టారు.



న్యూఢిల్లీ: భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు. ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్(భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ –ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా.. వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు– దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో అక్కడ నా అవసరం ఉంటే.. నేను



## మిషన్ భగీరథకు మోకాలడ్డు

నల్లగొండ: మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేదని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ కొనసాగించడం లేదన్నారు. ఇంటింటికి నీరు వస్తేనే ఫ్లోరైడ్ దూరం అవుతుందిన జగదీశ్వర్ రెడ్డి అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాప విమోచనం కలగడంలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు ఆనటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్–ఎల్‌బీసీ సొరంగమార్గం ద్వారావచ్చే నాలుగువేల క్యూసెక్కులలో మూడువేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కలగండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు– చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

## సిఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు– చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు.

ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ– అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్ ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు– చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు– తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్ తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ–, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్: నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు–కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి.. మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు–లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి
## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో ట్యాంక్ బండ్ రోడ్డులో శనివారం(మే 17వతేదీ) సాయంత్రం సమయంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజకీయ, సినీ ప్రముఖులతో పాటు యువత, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హోరెత్తాయి.దీనిలో భాగంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. 'వీరోచిత పోరాటం చేసిన సైనికులందరికీ జై జైలు కొట్టాలి. ఒకప్పుడు ప్రపంచానికి విశ్వ గురువు, ఆర్థిక శక్తి భారతదేశం. గొప్ప శక్తి ఉన్నప్పటికీ ఏ దేశం పై యుద్ధానికి కాలు తీయలేదు. మన దేశాన్ని కాపాడకోవడానికి ఎదురు దాడికి దిగాం. ప్రధాని నరేంద్ర మోదీ విలక్షణమైనటువంటి వ్యూహంతో వ్యవహరించారు. భిన్నత్వంలో ఏకత్వంగా ఇండియా ఉంది. దేశ ఐకమత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. టెర్రరిజాన్ని అణిచివేయాల్సిన అవసరం ఉంది. కశ్మీర్ సమస్య కాదు...కశ్మీర్ ఇండియాలో పార్ట్. పీవోకేపై మాత్రమే ఇప్పుడు చర్చ. మధ్యవర్తిత్వం వర్తించడానికి అమెరికా జోక్యం అవసరం లేదు. మన సమస్యను మనం పరిష్కరించుకోగలం' అని ఆయన స్పష్టం చేశారు.

వేగుచుక్క

# 19 న “తిరంగా ర్యాలీ”ని విజయవంతం చేయండి.




## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 17:**

భారత సైనికుల ఘన విజయం “ఆపరేషన్ సిందూర్”కు అద్దంపట్టేలా దేశవ్యాప్తంగా ఈ నెల 19 న నిర్వహిస్తున్న “తిరంగా ర్యాలీ” కోసం నగరంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని, ర్యాలీని ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పిలుపునిచ్చారు. సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ కన్వీనర్ జి.వి. కృపాకర్ రెడ్డి అధ్యక్షతన సుభాష్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పహల్గాం ఘటనలో ఉగ్రవాదులు భారతీయులపై చేసిన దారుణ హత్యలను దేశం మరచిపోదని పేర్కొన్నారు. ఆ ఘటనకు బదులుగా మోదీ ఆదేశాలతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో, కేవలం ఉగ్రవాద స్థావరాలపైనే దాడులు జరిపి 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడం గర్వకారణ మన్నారు. కాందహార్ హైజాకింగ్, పుల్వామా దాడుల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల హతమర్చడం ప్రత్యేకమన్నారు.



పాకిస్థాన్ సామాన్యులపై కాకుండా టార్గెట్ చేసిన విధానం భారత సైనిక నీతికి నిదర్శనమన్నారు. ఆకాశ్ తీర్, బ్రహ్మోస్, సుదర్శన్ S-400 వంటి ఆధునిక రక్షణ వ్యవస్థలతో పాకిస్తాన్ డ్రోన్లను గాలిలోనే తరిమికొట్టిన తీరు ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందన్నారు. ఇది ప్రధాని మోదీ నాయకత్వంలో దేశ రక్షణ రంగానికి లభించిన ప్రోత్సాహానికి చక్కని ఉదాహరణ అన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా స్వదేశీయంగా యుద్ధ పరికరాల తయారీ అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ విజయానికి గుర్తుగా, జాతీయ గౌరవానికి సంకేతంగా, ‘మనమూ దేశం కోసం’ నినాదంతో ఇందూర్ నగరంలో భారీ తిరంగా ర్యాలీనిమే 19, సాయంత్రం 4:00 గంటలకు రాజరాజేంద్ర చౌరస్తా (ఆర్ ఆర్ చౌరస్తా) నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీని ప్రజలందరూ సంఘీభావంతో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ధన్ పాల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓంప్రకాశ్ దైమా, డా. వెంకటరమణ, యాదగిరి, నరసింహ, గజం ఎల్లప్ప, బుస్సాపూర్ శంకర్, పంచారెడ్డి ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ పది ఫలితాల్లో ప్రెసిడెన్సీ విద్యార్థుల ప్రతిభ.

## - అభినందించిన పాఠశాల ఛైర్‌పర్సన్ నల్ల శమంత రెడ్డి, ప్రిన్సిపాల్ పవన్ కుమార్.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 17:**

సిబిఎస్ఇ పదవ తరగతి ఫలితాల్లో ప్రెసిడెన్సీ స్కూల్ విద్యార్థులు జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించి మరోసారి తమ ప్రతిభను నిరూపించారు. 490/500 మార్కులు సాధించి ఉత్తర తెలంగాణ లోనే టాప్ స్కోరర్ గా తుమ్మల సాయి చరణ్ రెడ్డి నిలిచాడు. మొత్తం 24 మంది విద్యార్థులు 90 శాతం పైగా మార్కులు సాధించి స్కూల్ ప్రతిష్టను మరింత పెంచారు. ఈ గణనీయ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల ఛైర్‌పర్సన్ నల్ల శమంత రెడ్డి, ప్రిన్సిపాల్ పవన్ కుమార్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.

ఈ సక్సెస్ మీట్ శనివారం ప్రెసిడెన్సీ హై స్కూల్ మోపాల్ లో విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం మరియు విద్యార్థుల పట్టుదల కారణమని వారు పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు సన్మానం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మే 17**



: నగరంలోని సందీప్ గార్డెన్స్ లో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ బీఓడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే కాలంలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించి తీర్మానాలు చేశారు.. అనంతరం అత్యుత్తమ వైద్య సేవలకు గానూ ఇటీవల విస్సా హెల్త్ ఎక్స్ రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న లయన్స్ క్లబ్ డైరెక్టర్ ప్రముఖ పల్మనాలజి వైద్యులు బొద్దుల రాజేంద్రప్రసాద్ ను ఘనంగా సన్మానించారు.. తమ క్లబ్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ కు రాష్ట్ర స్థాయి పురస్కారం రావడం అభినందనీయమని లయన్స్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి అన్నారు. .తనకు వచ్చిన అవార్డుతో బాధ్యత మరింత పెరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఇరుకుల వీరేశం, పి. లక్ష్మీనారాయణ, కరిపె రవీందర్,అంకం రాజేందర్,వి.రాఘవేందర్,ఇరుమల శివలింగం, చింతల గంగాదాస్, బి.గురుప్రసాద్, రామకృష్ణ రెడ్డి,డాక్టర్ రాజశేఖర్,

పి.శ్రీనివాస్, ప్రశాంత్, విజయానంద్ ,రవీంద్రనాథ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ సిబిల్ స్కోర్ రూల్.. 700 దాటితేనే..!

తెలంగాణ: రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక కార్యక్రమం. ఈ పథకం కింద వివిధ కార్పొరేషన్ల ద్వారా రాయితీ రుణాలు ఇవ్వబడతాయి. అయితే.. రుణాల మంజూరుకు సిబిల్ స్కోరు 700 కంటే ఎక్కువ ఉండాలని అధికారులు పేర్కొనడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. చాలా మంది దరఖాస్తుదారులు రూ. 4 లక్షల రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీని వలన రుణాల పంపిణీ అధికారులకు సవాలుగా మారింది. మొదటిసారి రుణం తీసుకునే వారికి మరియు సంబంధిత వ్యాపారంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో రాయితీ రుణాల కోసం దరఖాస్తులు స్వీకరించింది. వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే ఈ రుణాల మొత్తం రూ. 50,000 నుండి రూ. 4 లక్షల వరకు ఉంటుంది. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 40,270 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం పత్రాల పరిశీలన.. అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.

అయితే.. ఈ రుణాల మంజూరుకు సిబిల్ స్కోరు 700 కంటే ఎక్కువ ఉండాలని అధికారులు స్పష్టం చేయడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. బెల్లంపల్లిలోని బ్యాంకర్ల సమావేశంలో, బ్యాంకు ఖాతాల నిర్వహణ .. గతంలో తీసుకున్న రుణాల చెల్లింపుల ఆధారంగానే రుణ గ్రహీతలను ఎంపిక చేస్తామని అధికారులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు .. బ్యాంకు సిబ్బంది పాన్ కార్డు ఆధారంగా దరఖాస్తుదారుల సిబిల్ స్కోరును సేకరించారు.

సిబిల్ స్కోరు ప్రామాణికంగా రుణాలను ఇవ్వడం పట్ల దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది ప్రతిబంధకంగా మారుతోంది. బ్యాంకుల నుండి వచ్చే సమాచారం ఆధారంగా మండల కమిటీలు అర్హులను ఎంపిక చేస్తాయి. అయితే.. బ్యాంకర్లు మౌఖిక పరీక్షలు నిర్వహించాలని కోరినా ప్రభుత్వం దీనికి సుముఖంగా లేదు.

ఈ పథకం కింద.. చాలా మంది దరఖాస్తుదారులు రూ. 4 లక్షల రుణం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎక్కువ యూనిట్ విలువ ఉంటే రాయితీ ఎక్కువగా వస్తుందనే ఉద్దేశంతో వారు ఇలా చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ స్థాయిలో రుణాలు ఎంత మందికి ఇవ్వాలనేది అధికారులకు సవాలుగా మారింది.

వివిధ రకాల వ్యాపారాలకు ఒక్కో యూనిట్ విలువను ప్రభుత్వం ముందుగానే నిర్ణయించింది. దరఖాస్తుదారులు తమకు నచ్చిన వ్యాపారాన్ని ఎంచుకోవచ్చు. రూ. 50,000 వరకు రుణం తీసుకుంటే 100% రాయితీ ఉంటుంది, అంటే తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. ఇతర రుణాలపై రాయితీ శాతం

ఇలా ఉంటుంది: రూ. 50,001 – రూ. 1,00,000 వరకు 90 శాతం, రూ. 1,00,001 – రూ. 2,00,000 వరకు 80 శాతం, రూ. 2,00,001 – రూ. 4,00,000 వరకు 70 శాతం రాయితీ కల్పిస్తారు. ఇప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల వివరాలను పరిశీలిస్తున్నారు. మొత్తం దరఖాస్తుల్లో 80శాతం మంది రూ. 4 లక్షల రుణం కోరడం అధికారులకు పెద్ద సమస్యగా మారింది. మొదటిసారి రుణం తీసుకునే వారికి .. సంబంధిత వ్యాపారంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మొత్తం కోటాలో దివ్యాంగులకు 5 శాతం.. మహిళలకు 25 శాతం యూనిట్లను కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించింది.

# 30 ఏళ్ల నిరీక్షణకు తెర..




ఖమ్మం: ఖమ్మం రైల్వే స్టేషన్ పరిసరాల్లో నెలకొన్న రద్దీ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో స్టేషన్ ఎదుట రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నారు. రైల్వే స్టేషన్‌లో ఎస్కలేటర్, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీ రఘురాం రెడ్డి, రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల ప్రయాణికులు , ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించారు. రైల్వే జీఎంతో చర్చించిన అనంతరం రోడ్డు విస్తరణకు ఆమోదం లభించింది. ఎంపీ రఘురాం రెడ్డి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ అగస్త్యను కలిసి, రోడ్డు విస్తరణ తర్వాత దుకాణాలు నిర్వహించే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామ ని హామీ ఇచ్చారు. గత 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతున్నందుకు చిరు వ్యాపారులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ భారత్ పథకంలో భాగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పథకం కింద తెలంగాణలోని అనేక రైల్వే స్టేషన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ పథకం అభివృద్ధి చేసేందుకు తెలంగాణ నుంచి మ్మొదటి విడతలో 21 రైల్వే స్టేషన్లు ఎంపికయ్యాయి. దీనిలో భాగంగానే.. ఖమ్మం రైల్వే స్టేషన్ కూడా అభివృద్ధి బాట పట్టనుంది. గత 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు అన్నీ.. ఈ సారి మొత్త క్లియర్ కానున్నాయి. ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఎన్నో మౌలిక సదుపాయాలు ఆవిష్కరించబడుతు న్నాయి. రూ. 25.41 కోట్ల వ్యయంతో.. ఈ స్టేషన్‌లో ఏసీతో కూడిన వేచియుండు గదులు, మెరుగైన టాయిలెట్లు, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ప్రయాణికుల సౌకర్యానికి కొత్త ఆధునిక సదుపాయాలను కలిపేలా పనిచేస్తున్నాయి.

# ట్రెయిన్ టికెట్‌కు రూ. 290.. క్యాబ్‌కు రూ. 800..




సికింద్రాబాద్: నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్లైన కాచిగూడ, నాంపల్లి, సికింద్రాబాద్‌లలో ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను ఉపయోగిస్తున్నప్పటికీ.. అక్కడికి చేరుకోవడానికి, అక్కడి నుంచి తిరిగి ఇంటికి వెళ్లడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవడంతో, రైల్వే టికెట్ ధర కంటే ప్రయాణ ఖర్చు ఎక్కువగా ఉంటోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండాపూర్‌కు చెందిన ఒక వ్యక్తి రైలులో ఆదిలాబాద్ చేరుకోవాలంటే.. ఇప్పుడు చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు రావాల్సిందే. సికింద్రాబాద్ నుంచి నడిచే కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను చర్లపల్లికి మార్చారు. కొండాపూర్ నుంచి ఆటో లేదా క్యాబ్‌లో చర్లపల్లి టెర్మినల్‌కు చేరుకోవాలంటే.. రూ. 600 నుంచి రూ. 800 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. రాత్రి అయితే, ఇంకా ఎక్కువ డిమాండ్ చేస్తున్నారు. చర్లపల్లి నుంచి ఆదిలాబాద్‌కు స్లీపర్ టికెట్ ఛార్జ్ 290 రూపాయలు మాత్రమే. అంటే, క్యాబ్‌కు మూడింతలు ఖర్చు చేయాల్సి వస్తోంది.

సికింద్రాబాద్‌కు ఆర్టీసీ బస్సులే కాకుండా ఎంఎంటీఎస్, మెట్రో రైలు సదుపాయం ఉండటంతో నగరం నలుమూలల నుంచి చేరుకోవడానికి మార్గం ఉంది. చర్లపల్లికి రవాణా సదుపాయాలు సరిగా లేకపోవడం, అక్కడికి వెళ్లేందుకు ప్రయాణికులకు సరైన అవగాహన కూడా లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో ప్రయాణం సులభతరం అవుతుందని భావిస్తే, అధకారుల ప్రణాళిక లోపం కారణంగా ప్రయాణికులకు కష్టాలు తప్పడం లేదు.

ప్రధాన స్టేషన్ల నుంచి బయలుదేరే ఈ రైళ్లు ఆయా ప్లాట్‌ఫారంపై 20 నుంచి 30 నిమిషాల వరకు ఉంటాయి. ఆ రైలు కదిలిన తర్వాతే మరో రైలు వస్తుంది. అందుకే కొన్ని రైళ్లను చర్లపల్లికి మార్చారు. వరంగల్, ఏపీ వైపు వెళ్లే రైళ్లకు బదులుగా.. ముంబై, పుణే, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లను చర్లపల్లి నుంచి నడిపితే ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు భావిస్తున్నారు. హుస్సేన్ సాగర్, ముంబై ఎక్స్‌ప్రెస్, పుణే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్లను చర్లపల్లి నుంచి నడిపితే సికింద్రాబాద్, లింగంపల్లి, బేగంపేట స్టేషన్ల సమీపంలో ఉండేవారు అక్కడే రైలు ఎక్కడానికి, దిగడానికి సులువుగా ఉంటుంది. మధ్యలో సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, కాచిగూడలో 5 నిమిషాలు ఆపితే సరిపోతుందని ప్రయాణికులు భావిస్తున్నారు.

పలు రైళ్లను చర్లపల్లి నుంచి నడపడం వల్ల సమస్యలు వస్తున్నాయని కొందరు ఎంపీలు దక్షిణ మధ్య రైల్వే దృష్టికి తీసుకెళ్లారు. ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను గతంలో మాదిరి సికింద్రాబాద్ స్టేషన్ మీదుగా నడిపించాలని కోరారు. సికింద్రాబాద్‌కు వెళ్లకపోవడం వల్ల ఆదిలాబాద్ నుంచి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఇదే తరహా సమస్యలను మరికొందరు ఎంపీలు దక్షిణ మధ్య రైల్వే దృష్టికి తీసుకెళ్లారు.

వాస్తవానికి చర్లపల్లిలో ప్లాట్‌ఫాం 10 వైపు చాలా సౌకర్యాలు కల్పించారు. విశాలమైన పార్కింగ్ స్థలం ఇచ్చారు. బస్సులు ఆగేందుకు విశాలమైన స్థలం ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్‌లో దిగి ఫుట్ ఓవర్ బ్రిడ్జి పైనుంచి ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు వచ్చే వారు నేరుగా బస్సు టెర్మినల్‌కు చేరుకుంటారు. అయితే, 10వ ప్లాట్‌ఫాం వైపు ఇంత వ్యవస్థ ఉందని చాలా మంది ప్రయాణికులకు తెలియదు. దీంతో రైలు దిగగానే ఎక్కువ మంది ప్లాట్‌ఫాం ఒకటి వైపు వచ్చి అక్కడ ఆటోలు, క్యాబ్‌లను ఆశ్రయించి నగరంలోని వివిధ ప్రాంతాలకు చేరుకుంటున్నారు.

1వ నెంబర్ ప్లాట్‌ఫాం వైపు నుంచి బయటకి వచ్చే మార్గంలోనూ బస్సులు ఆగేందుకు టెర్మినల్ ఏర్పాటు చేయాలని, రోడ్లు కూడా వెడల్పు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. పదో నంబర్ ప్లాట్‌ఫాం వైపు ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇవి హొటల్ బ్లూ సీ పాయింట్ నుంచి తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ మీదుగా చర్లపల్లి వెళ్తున్నాయి. ఈ బస్సు వేళలు, రూట్ గురించి చాలా మంది ప్రయాణికులకు అవగాహన లేదు. దీంతో పాటు ప్లాట్‌ఫాం నంబర్ 10 వైపు నుంచి చెంగిచెర్ల మీదుగా ఉప్పల్ రింగ్ రోడ్డుకు ప్రతి అర గంటకు బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. చెంగిచెర్ల నుంచి నగరంలోని పలు ప్రాంతాలకు నడిపే బస్సులను చెర్లపల్లి వరకు పొడిగించాలని కోరుతున్నారు. తద్వారా ఉప్పల్ రింగ్ రోడ్డుకు కనెక్టివిటీ పెరిగి.. అక్కడ నుంచి ఆర్టీసీ బస్సులు, మెట్రో రైళ్ల ద్వారా నగరంలోని ఏ ప్రాంతానికైనా చేరుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది.

# ఎట్టకేలకు ఆ బస్సు సర్వీస్ ప్రారంభం..

హైదరాబాద్: టీజీఎస్‌ఆర్టీసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులను వివిధ ప్రాంతాలకు నడుపుతోంది. దీనిలో భాగంగానే.. మియాపూర్ నుండి బెంగళూరులోని మార్తాహల్లికి లహరి (ఏసీ సీటర్/స్లీపర్) బస్సు సర్వీసు అందుబాటులోకి వచ్చింది. ఈ బస్సు సర్వీసు నేటి నుంచి ప్రారంభం అవుతుందని.. మియాపూర్ ఆర్టీసీ 1వ డిపో మేనేజర్ మోహన్ రావు తెలిపారు.

ఈ బస్సు మియాపూర్‌లో సాయంత్రం 6:40 గంటలకు బయలుదేరి కేపీహెచ్‌బీ, మెహిదీపట్నం, షాద్‌నగర్ మీదుగా వెళ్తుంది. ఈ సర్వీసు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుంది. లహరి బస్సులు ప్రయాణికులకు సౌకర్యవంతమైన సీటింగ్, స్లీపింగ్ ఏర్పాట్లను కలిగి ఉంటాయి. ఎయిర్ కండిషనింగ్, వినోద సౌకర్యాలు .. విశాలమైన సీట్లు ఉంటాయి. దూర ప్రయాణాలు చేసే వారికి ఈ బస్సులు చాలా అనుకూలంగా ఉంటాయి. ఇదిలా ఉండగా.. సరస్వతి పుష్కరాల కోసం కూడా ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం కాంట్రాక్ట్ పద్ధతిన సూపర్ లగ్జరీ, రాజధాని.. లహరి బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ బస్సులు వివిధ ప్రాంతాల నుండి పుష్కర ఘాట్లకు భక్తులను చేరుస్తాయి. పుష్కరాలకు వెళ్లే భక్తులు ఈ రవాణా సౌకర్యాలను ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సులు నడుపుతారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ఆన్లైన్ టికెట్ బుకింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. బస్సుల వివరాలు .. సమయాల కోసం ఆర్టీసీ వెబ్సైట్ ను సందర్శించవచ్చు లేదా 99592 26153 నంబర్లో సంప్రదించవచ్చు.

జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో సరస్వతి




నది పుష్కరాల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రవాణా ఏర్పాట్లు చేశాయి. రెండు రాష్ట్రాల నుంచి పుష్కర ఘాట్‌లకు చేరుకోవడానికి బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశాయి. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పుష్కరాల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతోంది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు నేరుగా పుష్కర ఘాట్‌లకు చేరుకునేలా ఈ ఏర్పాట్లు ఉన్నాయి.

వేగుచుక్క
తీసిన ప్రభాతం గొంతుక...

# తట్టుకోలేక ఏడ్చేశా..



సినీ ఇండస్ట్రీ అంటేనే గ్లామర్ ప్రపంచం. కళ్లుచెదిరే మేకప్పులు, ధగధగలాగే కాస్ట్యూమ్స్ ఇలా ఎక్కడ కనిపించినా హీరోయిన్లు తళతళ మెరిపిసోతుంటారు. హాట్ హాట్ ఫోజులతో ఫోటోషూట్లు చేస్తూ సోషల్‌మీడియాలో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తుంటారు. అయితే లేడీ పవర్‌స్టార్‌గా ముద్రపడిన సాయిపల్లవి తీరు ఇందుకు భిన్నంగా ఉంటుంది. బయటే కాదు సినిమాలోనూ మేకప్ అన్నదే వేసుకోదు. మొహం మీద మొటిమలతో మామూలు వస్త్రధారణతో ఒక సాధారణ మహిళ ఎలా ఉంటుందో అలాగే కనిపిస్తుంది సాయిపల్లవి. ఆ వ్యవహారశైలే ఆమెను అందరికీ మరింత దగ్గర చేసింది. ఫిదా, పడిపడి లేచె మనసు, శ్యామ్ సింగరాయ్, ఎంసీయే, లవ్‌స్టోరీ ఇలా విభిన్న కథా చిత్రాలతో తెలుగువారికి మరింత దగ్గరైంది. తాజాగా వచ్చిన 'తండేల్'తో బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టిన సాయిపల్లవి ప్రస్తుతం హిందీలో 'రామాయణ' మూవీలో సీతగా నటిస్తోంది. కొనాళ్లక్రితం ఓ టీవీ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో 'శ్యామ్ సింగరాయ్' మూవీలో తనకు ఎదురైన అనుభవాల గురించి చెప్పుకొచ్చింది సాయిపల్లవి. 'శ్యామ్ సింగరాయ్'లో నేను ఉండే సన్నివేశాలన్నీ చాలావరకు రాత్రిపూటే షూట్ చేసేవాళ్లు. అప్పటివరకు నాకు నైట్ షూట్‌లు అలవాటు లేదు. దీంతో ఏరోజుకారోజు షూట్ పూర్తికాగానే ఎంతో ఆనందపడేదాన్ని. నాకు పగలు నిద్రవచ్చేది కాదు. అందువల్ల రాత్రిళ్లు నా పరిస్థితి దారుణంగా ఉండేది. తెల్లవారుజాము వరకు మేల్కోని ఉండాల్సి రావడం నావల్ల అయ్యేది కాదు. ఒకటి కాదు రెండు ఏకంగా 30 రోజులు నా పరిస్థితి అలాగే ఉండేది. 'శ్యామ్ సింగరాయ్' చేస్తూనే.. పగలు అప్పటికే నేను సైన్ చేసిన సినిమాల షూటింగ్‌కి వెళ్లాల్సి వచ్చేది. దీంతో క్షణం తీరిక లేక, నిద్రలేక మానసిక ఒత్తిడికి గురయ్యేదాన్ని.



# పవర్‌ఫుల్ రోల్‌లో చందమామ

ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ బాలీవుడ్‌లో భారీ ప్రాజెక్ట్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణ చిత్రంలో కాజల్‌కి కీలక పాత్ర దక్కినట్లు సమాచారం. ఈ సినిమాలో ఆమె రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. రావణుడిగా యాష్ ఎంపిక అయ్యాడు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ ఎంట్రీతో సినిమాపై హైప్ క్రియేట్ అయింది.

'యానిమల్' మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టిన రాకింగ్ స్టార్ రణ్‌బీర్ కపూర్, లేడీ పవర్ స్టార్ సాయిపల్లవి జంటగా నితీశ్ తివారీ డైరెక్షన్లో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఇందులో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి సీతారాములుగా నటిస్తుండగా.. కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్న యష్ రావణుడిగా కనిపించనున్నాడు. ఇక హనుమంతుడిగా సన్నీడియోల్, ఇంద్రుడిగా కునాల్ కపూర్, దశరథుడిగా అరుణ్ గోవిల్, ఇంద్రుడిగా కునాల్ కపూర్ నటిస్తున్నారు. ప్రైమ్ ఫోకస్ స్టుడియోస్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై నమిత్ మల్హోత్రా,, యాష్ సంయుక్తంగా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.835 కోట్లు వెచ్చిస్తున్నట్లు బాలీవుడ్ టాక్. ఈ సినిమాకి సంబంధించి షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీకి షూటింగ్ ఫోటోలు కొంతకాలం క్రితం లీక్ కావడంతో మేకర్స్ అప్రమత్తమయ్యారు. ఇకపై ఎలాంటి లీకులు బయటకు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతోన్న ఈ చిత్రం ఫస్ట్ పార్ట్ 026 దీపావళికి విడుదల కావచ్చని అంచనా.

ఇక ఈ సినిమాకు సంబంధించి అనేక వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా నటీనటుల ఎంపికపై రూమర్స్ గట్టిగానే వస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం ప్రకారం ఈ మూవీలో కాజల్ అగర్వాల్ నటించనుంది. రామాయణ ఇతిహాసంతో రావణుడి సతీమణి అయిన మండోదరికి ఎంత ప్రాధాన్యత ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బాలీవుడ్ రామాయణలో ఆ పాత్ర కోసం కాజల్‌ని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇందులో రావణుడిగా యష్ నటిస్తుండగా.. ఆయనకు జోడీగా కాజల్‌ని ఎంపిక చేసినట్లు వార్తలొస్తున్నాయి. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక సమాచారం రావాల్సి ఉంది. తెలుగులో ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించిన కాజల్ అగర్వాల్‌కి బాలీవుడ్ కొత్తేమీ కాదు. సింగం, స్పెషల్ 26 వంటి హిందీ చిత్రాల్లో కాజల్ నటించి మెప్పించింది. ఇప్పుడు 'రామాయణ' లాంటి భారీ బడ్జెట్ చిత్రంలో ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తుండటంతో ఆమె ఎలా కనిపిస్తుందోనని అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

రామాయణంలో మండోదరి పాత్రకు విశేషమైన ప్రాధాన్యత ఉన్న సంగతి తెలిసిందే. విశ్వకర్మ పుత్రుడైన మయబ్రహ్మ, దేవకన్య అయిన హేమకు కలిగిన సంతానం. రావణుడిని పెళ్లాడిన తర్వాత ఈమెకు ఇంద్రజిత్తు అనే కుమారుడు పుడతాడు. లంకా నగరానికి రాజైన రావణుడు చేసే అకృత్యాలను ఖండిస్తూ భర్తకు మంచి సలహాలు ఇచ్చే పాత్ర ఆమెది. సీతను ఎత్తుకొచ్చినప్పుడు తప్పుని వారించి ఆమెను రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కథా ప్రాధాన్యమున్న ఇలాంటి పాత్రకు సీనియర్ మరియు పాపులర్ నటి అయితే బాగుంటుందని భావించే మేకర్స్ కాజల్‌ని సెలక్ట్ చేసినట్లు సమాచారం.

# కూతురు పెళ్లికి సీఎంని రావొద్దన్న కృష్ణ..



సూపర్‌స్టార్ కృష్ణ రీల్ లైఫ్‌లోనే కాదు రియల్ లైఫ్‌లోనూ డేరింగ్‌గా ఉండేవారు. ఆయన పెద్దకుమార్తె పద్మావతి వివాహం 1991లో గల్లా జయదేవ్‌తో చెన్నైలో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఆహ్వానించిన తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, భారీ సెక్యూరిటీ కారణంగా అతిథుల్లో కొంతమందిని వెనక్కి పంపించాలంటూ అభ్యర్థించగా, కృష్ణ ఆమెను పెళ్లికి రావొద్దని చెప్పేశారు. ఈ విషయాన్ని జయలలిత పెద్ద మనసుతో అంగీకరించి బొకే పంపించారు. ఇది అప్పట్లో తెగ చర్చకు దారి తీసింది. తెలుగు సినీ ఇండస్ట్రీలో సూపర్‌స్టార్ కృష్ణ అంటే సాహసానికి మరోపేరు. నటుడిగానే కాదు, నిర్మాత, దర్శకుడిగానూ సత్తా చాటారాయన. కృష్ణకి 1962లో మేనమామ కూతురు ఇందిరాదేవితో వివాహమైంది. ఇందిరతో వివాహమైన నాలుగేళ్లకు 1969లో విజయనిర్మలతో కృష్ణకు రెండో వివాహమైంది. దాదాపు 48 సినిమాల్లో విజయనిర్మలతో కలిసి ఆయన నటించారు. మొత్తం 16 సినిమాలకు దర్శకత్వం వహించిన కృష్ణ.. 1974లో ఉత్తమ నటుడిగా నంది పురస్కారం సొంతం చేసుకోగా.. 1976లో కేంద్ర కార్మికశాఖ నటశేఖర్ అనే బిరుదుతో ఆయనను సత్కరించింది. 1997లో ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సౌఫల్య పురస్కారం కృష్ణకు దక్కింది. సినిమాల్లోనే కాదు నిజజీవితంలోనూ కృష్ణ డేరింగ్‌గానే ఉండేవారు. ఎంతలా అంటే తన కూతురు పెళ్లికి రాష్ట్ర ముఖ్యమంత్రినే రావొద్దని చెప్పేటంత. కృష్ణ పెద్దకుమార్తె పద్మావతి వివాహం 1991, జూన్ నెలలో చెన్నైలో గల్లా జయదేవ్‌తో అట్టహాసంగా జరిగింది. పారిశ్రామికవేత్త అయిన గల్లా రామచంద్రరావు, అరుణకుమారి దంపతుల ఏకైక కుమారుడు జయదేవ్ అమరరాజా బ్యాటరీస్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా తన వ్యాపారాన్ని విస్తరించారు. తెలుగుదేశం పార్టీ నుంచి గుంటూరు ఎంపీగా రెండు పర్యాయాలు సేవలందించిన ఆయన మొన్నటి ఎన్నికల్లో తప్పుకోవడంతో పాటు రాజకీయాలకు దూరమయ్యారు. పద్మావతి, జయదేవ్ పెళ్లిని చెన్నైలో అట్టహాసంగా జరిపించారు కృష్ణ. సినీ, రాజకీయ రంగాలకు చెందిన చాలామంది ఈ పెళ్లికి హాజరయ్యారు. అప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జయలలితను సైతం ఆయన ఆహ్వానించారు. అయితే భారీ సెక్యూరిటీతో ఉండే జయలలిత ఈ పెళ్లికి రావాలంటే అతిథుల కోసం వేసిన రెండు వరుసలు ఖాళీ చేయడంతో పాటు చాలామందిని వెనక్కి పంపించేయాలని చెప్పారట. అప్పటికే, మంత్రులు, పెద్ద పెద్ద రాజకీయ నాయకులూ, వ్యాపారవేత్తలు అక్కడ ఆసీనులై ఉన్నారు. పెళ్లికి వచ్చిన అతిథులను లేవమని చెప్పడానికి మనస్సు అంగీకరించని కృష్ణ.. ఆమెనే పెళ్లికి రావొద్దని చెప్పేశారట. ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రినే తన పెళ్లికి రావొద్దని కృష్ణ చెప్పడం అక్కడ అందరినీ షాక్‌కి గురిచేసింది. యలలిత నుంచి ఎలాంటి స్పందన వస్తుందోనని టెన్షన్ పడిపోయారట. అయితే కృష్ణ ఇబ్బం దిని అర్థం చేసుకున్న జయలలిత ఈ విషయాన్ని చాలా స్పోర్టివ్‌గా తీసుకుని వధూవరులకు బొకే పంపించారట. అలా పద్మావతి, జయదే వ్‌ల వివాహం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది.



# రవికి జోడీగా మలయాళ బ్యూటీ?



తెలుగు, తమిళ భాషల్లో పలు సూపర్‌హిట్ సినిమాలు చేసిన ఏఎం రత్నం '7/జి బృందావన్ కాలనీ' సీక్వెల్ కోసం సన్నాహాలు మొదలుపెట్టారు. సెల్వరాఘవన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్టులో హీరోగా రవికృష్ణనే కొనసాగిస్తున్నారు. అయితే హీరోయిన్ ఎంపికపై సస్పెన్స్ కొనసాగుతున్న వేళ, మలయాళ నటి అనస్వర రాజన్ ఫైనల్ అయినట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్. 'రేఖాచిత్రం' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన అనస్వరకు ఇది భారీ అవకాశం కానుంది. అధికారిక ప్రకటన తేలాల్సి ఉన్నా, ఈ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. సీక్వెల్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది.

తెలుగు, తమిళ భాషల్లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించారు ఏఎం రత్నం. పెద్దరికం, కర్తవ్యం, భారతీయుడు, ఒకేఒక్కడు, ప్రేమికుల రోజు, ఖుషీ, 7/జి బృందావన్ కాలనీ, బంగారం.. వంటి సూపర్‌హిట్ చిత్రాలు నిర్మించారాయన. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా 'హరిహర వీరమల్లు' నిర్మిస్తున్నారు. ఈ మూవీ జూన్ 12న రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. నిర్మాతగా ఎందరికో సినీ జీవితాన్ని ఇచ్చిన ఏఎంరత్నం తన కుమారు రవికృష్ణని మాత్రం హీరోగా నిలబెట్టలేకపోయారు. ఆయన కెరీర్లో చెప్పుకోదగ్గ సినిమా ఏదైనా ఉందంటే అది బృందావన్ కాలనీ'. సెల్వ రాఘవన్ దర్శకత్వంలో 2004లో రిలీజైన ఈ సినిమా అప్పట్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. తొలి చిత్రమే అయినప్పటికీ రవికృష్ణ యాక్టింగ్, సోనియా అగర్వాల్ అందచందాలు, యువన్ శంకర్‌రాజా స్వరపరిచిన గీతాలు ఈ సినిమాని బ్లాక్‌బస్టర్‌గా నిలబెట్టాయి.

రెండు దశాబ్దాల తర్వాత ఈ చిత్రానికి సీక్వెల్ తీసే పనిలో పడ్డారు మేకర్స్. మొదటి చిత్రానికి దర్శకత్వం వహించిన సెల్వ రాఘవన్ డైరెక్షన్లోనే ఏఎం రత్నం దీన్ని తీస్తున్నారు. అయితే ఈ మూవీలో హీరోయిన్ ఎవరన్న దానిపై కొంతకాలంగా సస్పెన్స్ కొనసాగుతోంది. 'లవ్‌టుడే' ఫేమ్ ఇవానా నటిస్తోందని కొంతకాలంగా వార్తలొచ్చినా అధికారిక ప్రకటన రాలేదు. అలాగే డైరెక్టర్ శంకర్ కుమార్తె అదితి శంకర్ పేరు ప్రచారం జరిగింది. ఇంకా చాలామంది పేర్లు వినిపిస్తుండగా.. ఎవరూ ఊహించని మరో పేరు తెరపైకి వచ్చింది. అదే అనస్వర రాజన్. ఈ పేరు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోయినా మలయాళం, హిందీ ప్రేక్షకులకు పరిచయమే. అయితే ఈ ఏడాది వచ్చిన 'రేఖాచిత్రం' అనే డబ్బింగ్ చిత్రంలో అనస్వర రాజన్ మనకూ పరిచయం అయిపోయింది.

'రేఖాచిత్రం'లో ఆమె అమాయకపు నటన, అందచందాలు ప్రేక్షకులను మెస్మరైజ్ చేశాయి. సూపర్‌హిట్‌గా నిలిచిన ఆ మూవీతో అనస్వరకు ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే 7/జి బృందావన్ కాలనీ సీక్వెల్‌లోనూ ఆమెను ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపై నిర్మాతలు ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ అనస్వర హీరోయిన్‌గా దాదాపుగా ఫిక్స్ అయిపోయినట్లు కోలీవుడ్ టాక్. అదే నిజమైతే ఆమె పంట పండినట్లే. 2017లో వచ్చిన 'ఉదాహరణం సుజాత' మూవీతో మలయాళ చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనస్వర ఆ తర్వాత అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. 2023లో మోహన్‌లాల్, ప్రియమణి కాంబోలో వచ్చిన 'నేరు' అనే కోర్టు డ్రామా ఆమెకు మంచి పేరు తీసుకొచ్చింది. అంధురాలిగా ఉంటూ బలాత్కారానికి గురైన బాధితురాలిగా ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఇక ఈ ఏడాది జనవరిలో వచ్చిన 'రేఖాచిత్రం'తో అనస్వర ఫేటే మారిపోయింది. హీరోయిన్ కావాలన్న కోరికతో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన యువతి జీవితం అర్ధంతరంగా ఎలా ముగిసిపోయింది అనే స్టోరీలైన్‌తో 'రేఖాచిత్రం' తెరకెక్కింది. థియేటర్లతో పాటు ఓటీటీలోనూ ఈ చిత్రం మంచి ఆదరణ దక్కించుకుంది.

# నూరేళ్లు సంతోషంగా ఉండాలి..



స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు గత కొంతకాలంగా సినిమాలతో కంటే వ్యక్తిగత విషయాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో సామ్ డేటింగ్ లో ఉందంటూ కొన్ని రోజులుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇద్దరూ తరచుగా కలిసి కనిపిస్తుండటం, గుళ్ళూ గోపురాలు తిరుగుతుండటం, రాజ్ తో క్లోజ్ గా ఉన్న ఫోటోలను ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుండటంతో ఈ రూమర్స్ మరీ ఎక్కువయ్యాయి. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ వార్తలే కనిపిస్తున్నాయి. అవన్నీ రూమర్స్ అని సమంత మేనేజర్ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు రాజ్-సామ్ లను ఉద్దేశించి ఓ నటి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో సమంత నిర్మాణంలో రూపొందిన ఫస్ట్ మూవీ 'శుభం'. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి ప్రధాన పాత్రలు పోషించారు. సామ్ స్పెషల్ రోల్ లో అలరించింది. ఇటీవలే రిలీజైన ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా చిత్ర బృందం హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా సీనియర్ నటి మధుమణి మాట్లాడుతూ.. సమంత - రాజ్ నిడిమోరు గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

"నేను 39 ఏళ్ల జర్నీలో చాలా సినిమాలు చేశాను. 3 నంది అవార్డులు, 2 ఫిలింఫేర్ అవార్డులు తీసుకున్నా. నాని దగ్గర నుంచి అనుష్క వరకూ.. అందరు హీరో హీరోయిన్లకు మదర్ గా నటించా. దాదాపు 400 చిత్రాల్లో యాక్ట్ చేశాను కానీ.. సమంతకు అమ్మగా ఒక్క సినిమా కూడా చేయలేకపోయాను. 'రంగస్థలం' సినిమాలో ఆమెతో కలిసి ఛాన్స్ మిస్ అయింది. ఆ బాధ ఎప్పుడూ ఉండేది. ఆమెను ఎప్పుడైనా కలుస్తానా? మాట్లాడతానా? కలిసి పనిచేస్తానా? అని ఒక ఆశ ఉండేది. సమంత ప్రొడక్షన్ లో రూపొందే సినిమాలో మదర్ క్యారక్టర్ కోసం టీం నన్ను సంప్రదించారు. అలా మొదలైంది ఈ శుభం"

"ఒక్క రోజు షూటింగ్ చేయగానే చికెన్ గన్యా వచ్చింది. నాలుగు నెలలు అడుగుతీసి బయటపెట్టలేని పరిస్థితి. అప్పటికే ఏడు సినిమాల్లో నటిస్తున్నా కానీ.. ఈ సినిమా మిస్ అవుతుందేమోనని భయపడ్డా. నా అదృష్టం కొద్దీ నాలుగు నెలల తర్వాత మళ్లీ 'శుభం'తో ప్రయాణం మొదలైంది. ఇప్పుడు ఆరు సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేస్తున్నా. ఇది తక్కువ బడ్జెట్ లో చేసిన చిన్న సినిమా అని అంటున్నారు. కానీ వాళ్ళు ఇచ్చిన ఆతిథ్యం చాలా గొప్పగా ఉంది. సమంత ప్రతీ ఒక్కరినీ ఎంతో బాగా చూసుకున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన సామ్ కు శుభం. రాజ్, సమంత శుభంతో ఈ జర్నీ మొదలు పెట్టారు. శుభంగానే ఇలాగే ఎల్లవేళలా సంతోషంగా ఉండాలి" అని మధుమణి చెప్పుకొచ్చింది. అంతేకాదు శతమానం భవతి అంటూ దీవించింది.రాజ్ డీకే తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్-2లో సమంత నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించింది. ఆ తర్వాత 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్ లో చేసింది. ప్రమోషన్స్ సమయంలో టీంతో కలిసి ఇద్దరూ తిరుమల వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లేటెస్టుగా రాజ్ తో దిగిన ఓ ఫోటోని సమంత ఇన్‌స్టా గ్రామ్‌లో షేర్ చేయడం హాట్ టాపిక్ గా నడుస్తోంది.

# నేను ప్రభాస్ ఫ్యాన్‌ని..శోభన్‌బాబు మా తాత అని తెలియదు



తెలుగు సినీ చరిత్రలో శోభన్ బాబు తనకంటూ ఓ అధ్యాయాన్ని లిఖించుకున్నారు. టాలీవుడ్ లో నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణలకు గట్టిగా పోటీగా నిలిచారు. కొన్ని దశాబ్దాలపాటు ప్రేక్షకులను అలరించిన ఆయన.. సోగ్గాడిగా అభిమానుల హృదయాల్లో నిలిచిపోయారు. అయితే శోభన్ బాబు తన వారసులను ఎవరినీ ఇండస్ట్రీకి పరిచయం చేయలేదు. దీనిపై సురక్షిత్ మాట్లాడుతూ.. "శోభన్ బాబు తన ఫ్యామిలీ నుంచి ఎవరూ సినిమాల్లోకి వెళ్లకూడదని స్ట్రిక్ట్ గా ఉన్నారని అందరూ అనుకుంటుంటారు. నిజానికి మాకు అలాంటి రూల్స్ ఏమీ లేవు" అని అన్నారు.

"అందరూ ఆయన్ను సోగ్గాడిగానే చూస్తారు కానీ, ఆ స్థాయికి చేరుకోడానికి ఎంతగా స్ట్రగుల్ అయ్యాడు, ఎంత హార్డ్ వర్క్ చేశాడనేది ఎవరికీ తెలియదు. అది అందరికీ సాధ్యమయ్యేది కాదు. అందుకే సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉండాలని మేమంతా నిర్ణయించుకున్నాం" అని సురక్షిత్ తెలిపారు. "10వ తరగతి చదువుతున్నప్పటి నుంచే నాకు సినిమా ఆఫర్స్ వచ్చాయి. చాలామంది దర్శక నిర్మాతలు వచ్చి నటించమని అడిగారు కానీ, నాకు యాక్ట్ చేయాలని ఎప్పుడూ అనిపించలేదు" అని చెప్పారు.

శోభన్ బాబు చనిపోయే సమయానికి తాను ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు సురక్షిత్ తెలిపారు. తనకు సురక్షిత్ అని నామకరణం చేసింది తన గ్రాండ్ ఫాదర్ శోభన్ బాబు అని చెప్పారు. ఫ్యామిలీలో అందరి పేర్లు ఉండాలని శోభన్ బాబు భావించారని, దాన్ని ముందుకు తీసుకెళ్తూ తన పిల్లలకు కూడా అదే అక్షరం వచ్చేలా పేర్లు పెట్టినట్లు వెల్లడించారు. కుటుంబంలో అందరి పేర్లూ ఎస్ లెటర్ తో ఉంటాయని, దాన్ని సెంటిమెంట్ గా మార్చుకున్నామన్నారు. తాను డాక్టర్ కావాలనేది శోభన్ బాబు విజన్ అని, ప్రస్తుతం ఆయన విజన్ లోనే నడుస్తున్నానన్నారు సురక్షిత్.

"చిన్నప్పటి నుంచే డాక్టర్ అవ్వాలని నన్ను ట్యూన్ చేశారు. మెడిసిన్ చదవాలని, పెద్ద డాక్టర్ అవ్వాలని మా తాత చెబుతూ ఉండేవారు. మా నాన్న కూడా అదే వృత్తిలో ఉండటంతో నాకు ఈజీ అయిపోయింది" అని సురక్షిత్ చెప్పారు. సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఫ్యామిలీకి టైం కేటాయించేవారని, శోభన్ బాబుగా కాకుండా తనను తాతగానే చూడాలని అనుకునేవారని, అందుకే అంత పెద్ద స్టార్ హీరో అనే విషయం అప్పట్లో తనకు తెలియలేదని సురక్షిత్ అన్నారు. ఒకసారి శోభన్ బాబు పుట్టినరోజు కోసం స్వగ్రామానికి వెళ్తే.. తనని చూడటానికి ఊరంతా వచ్చారని, అప్పుడే తన తాత ఎంత ఫేమస్ అనేది తెలిసిందని చెప్పారు.

"ఇంట్లో అసలు సినిమాలు చూసేవాళ్ళం కాదు. తాత కూడా ఎంకరేజ్ చేసేవాడు కాదు. నేను ఆయన నటించిన సినిమాలు రెండే చూశాను. శోభన్ బాబు నటించిన సినిమాల్లో 'ఏమండీ ఆవిడ వచ్చింది' ఒక్కటే థియేటర్లో చూశాను" అని సురక్షిత్ అన్నారు. ఇప్పుడు తమిళనాడులో ఉండటం వల్ల తెలుగు సినిమాలు చూడటం చాలా తక్కువని, ప్రభాస్ కి తాను పెద్ద ఫ్యాన్ అని, 'బాహుబలి' తన ఫేవరేట్ మూవీ అని చెప్పారు. తన వారసులు ఇండస్ట్రీలోకి రావాలనే కోరిక శోభన్ బాబుకు లేదని, సినిమాల్లోకి వెళ్ళమని ఎవరినీ ఎంకరేజ్ చేయలేదని, అలా అని ఎవరినీ సినిమాల్లోకి రాకుండా ఆపలేదని సురక్షిత్ చెప్పుకొచ్చారు.